TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 43 మంగళవారం, మార్చి 10, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# రైతు బంధు బంద్

## కొత్తగా రాహుల్ బంధు పథకం



**సిరిసిల్ల, మార్చి 09:** రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు.అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు.ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం

# అందిస్తాం

- క్రీడా శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీలో సౌకర్యాల కల్పనపై చర్చ
- అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం



**హైదరాబాద్, మార్చి 9 :** యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. క్రీడాశాఖపై సచివాలయ ంలో (సోమవారం) మంత్రు లు, అధికారులతో సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండి యా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు.ఆ స్టేడియాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి..ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిసామని వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి అవుట్ డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకా ల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. ఈ డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రణాళికల సిద్ధం చేయాలి..ఒలింపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియాలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.సీఎంతో మంత్రి తుమ్మల భేటీ...సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలసి వివిధ అంశాలపై చర్చించారు. సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి సమయం కోరారు. కొహెడ మార్కెట్ పనులను త్వరితగతిన చేపట్టడానికి తగు ఆదేశాలను ఇవ్వాల్సిందిగా సూచించారు. రైతుల సౌకర్యార్థం త్వరలోనే శనగ, పొద్దుతిరుగుడు, మినుము, వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మంత్రి తుమ్మల విన్నవించారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# రాజ్యసభ ఎంపీలుగా

## అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

**హైదరాబాద్, మార్చి 9 :** తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్‌మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈరోజు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగానే ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసెంబ్లీ ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులుగా సిం ఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నియామకపత్రం అందుకున్నారు. రాజ్యసభ సభ్య డిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు ఖర్గే, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డికి నరేందర్ రెడ్డి ధన్యావాదాలు తెలిపారు. తాను ఎంపీ కావ డానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నేతలందరికీ కృతజ్ఞతలు చెప్పారు. రెండోసారి ఎంపీగా సింఘ్వీ : కాంగ్రెస్ పార్టీ తరపున అభిషేక్ మను సిం ఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సాయన్న నామినేషన్ వేశా రు. నిబంధన ప్రకారం పది మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో స్క్రూటినీ దశలోనే సాయన్న నామినేషన్ తిరస్కరణకు గురైంది. కాంగ్రెస్ తరపున బరిలో దిగిన ఇద్దరు ఏకగ్రీవం కావడానికి మార్గం .లాబీయింగ్ జరిగినా నమ్మిన వ్యక్తికే ఛాన్స్ : వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి దిగే వరకు సీఎం సలహాదారుగా కొనసాగారు. నామినేషన్ నిబంధనల మేరకు ఆయన ముఖ్యమంత్రి సలప దారు పదవికి రాజీనామా చేసి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో ఏకంగా 16 మంది ఆశావహులు ఉన్నప్పటికీ వేం నరేందర్ రెడ్డినే అదృష్టం వరించింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి




భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇం ఛార్జి సీఎం రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించి వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అభ్యర్థిత్వం ఖరారు అయ్యేట్లు చేశారు.ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపువేం నరేందర్ రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం అర్పనపల్లి గ్రామవాసి. 67 ఏళ్ల వయస్సున్న నరేందర్ రెడ్డికి రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా ఉంది. 2004లో మహబూబాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలు పొందారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.

# తెలంగాణలో

## మండిపోనున్నఎండలు

- ఈ మూడు రోజులు బయట తిరిగితే చుక్కలే




**హైదరాబాద్:** తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. రాబోయే మూడు రోజుల పాటు వాతావరణం పొడిగా ఉంటుందని, ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బీహార్ నుంచి మరాఠ్వాడా వరకు విస్తరించి ఉన్న ఒక వాతావరణ ద్రోణి ప్రభావం వల్ల తెలంగాణలో వేడి గాలులు వీచే అవకాశం ఉంది. దీనివల్ల వడగాల్పుల తీవ్రత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.మార్చి నెలలోనే ఎండలు ఈ స్థాయిలో మండిపోతుండటంతో, రాబోయే ఏప్రిల్, మే నెలల్లో భానుడు మరింత ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# నాణ్యతలేని మందులపై

## తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు



**హైదరాబాద్, మార్చి 9:** నాణ్యతలేని మందుల విక్రయాన్ని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) ఆధ్వర్యంలో బల్క్ ఎస్ఎంఎస్ అలర్ట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులకు వెంటనే సమాచారం అందించేలా చర్యలు తీసుకున్నారు.మెడికల్ షాపులకు తక్షణ సమాచారం..రాష్ట్రంలో ఎక్కడైనా నాణ్యతలేని, అనుమానాస్పద మందులు గుర్తించిన వెంటనే అన్ని మెడికల్ షాపులకు ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్ పంపిస్తున్నారు. దీంతో ఆ మందుల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని మెడికల్ షాపులకు సూచనలు అందుతాయి.ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం..ప్రజలకు హానికరంగా మారే మందులు మార్కెట్‌లో అమ్మకుండా ముందుగానే అడ్డుకోవడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. నాణ్యతలేని మందులు అమ్మడం వల్ల రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టిందికొత్త వ్యవస్థకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులను ప్రభుత్వం అనుసంధానం చేస్తోంది. ఒకసారి అలర్ట్ జారీ అయిన వెంటనే ప్రతి ఫార్మసీకి సమాచారం చేరేలా డిజిటల్ సాంకేతికతను ఉపయోగిస్తునా న్రు.డిజిటల్ పర్యవేక్షణకు ప్రాధాన్యంఔషధాల నాణ్యత, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టి మందుల నియంత్రణను మరింత కట్టుదిట్టం చేసేలా డీసీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# 15 ఏళ్ల నాటి కేసులో

# కేసీఆర్‌కు ఊరట



**హైదరాబాద్, మార్చి 9 :** తెలంగాణ ఉద్యమ సమయంలో నమోదైన ఒక పాత కేసులో బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు ముఖ్య నేతలకు నాంపల్లి కోర్టులో పెద్ద ఊరట లభించింది. దాదాపు 15 ఏళ్ల కిందట, అంటే 2011లో జరిగిన 'సకల జనుల సమ్మె' సందర్భంగా నమో దైన కేసును నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు సోమవారం కొట్టివేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. దీంతో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న ఈ న్యాయపరమైన వివాదానికి తెరపడి నట్లయింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అప్పట్లో జేఏసీ (జీూజ) ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలు జరిగాయి. ఆ సమయంలో కేసీఆర్, కేటీఆర్, పద్మారావు గౌడ్, శంబీపూర్ రాజు మరియు దాసోజు శ్రవణ్ వంటి నేతలు ప్రత్యక్షంగా పాల్గొని రైలు రోకోలు, రహదారుల దిగ్బంధం చేపట్టారు. ఈ క్రమంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించారనే కారణంతో పోలీసులు అప్పట్లో పలు సెక్షన్ల కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణ ఏళ్ల తరబడి సాగుతూ వచ్చింది.ఈ కేసు విచారణలో భాగంగా గతం లోనే నేతలందరూ పలుమార్లు కోర్టుకు హాజరయ్యారు. ఆ సమయంలో ఇవన్నీ రాజకీయ ఉద్దేశంతో పెట్టిన కేసులు అని వారు తమ వాదనలను వినిపించారు.

# లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం


## రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు



**నంద్యాల, మార్చి 9:** శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురు జు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు.వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు.

# నేను టూరిస్ట్‌ను కాదు

## వారికి అండగా నిలబడేందుకు వచ్చా



**ఖమ్మం జిల్లా, మార్చి 9:** ఖమ్మం జిల్లాలోని వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలతో నిర్వాసితులైన బాధిత కుటుంబాలను తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవితపరామర్శిం చారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడబిడ్డ దుఃఖం ఎవరికీ మంచిది కాదన్నారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని.. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఈ దుఃఖాన్ని కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేయటానికి ఉఎని ఆరోపించారు.వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా నిలబడటానికి వచ్చానని తెలిపారు. 'నేను టూరిస్ట్‌ను కాదు... మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ పోరాడతా' అని కవిత స్పష్టం చేశారు. గతంలో ఇళ్లు కూల్చటానికి బీఆర్ఎస్ వాళ్లు ప్రయత్నాలు చేశారన్నారు కవిత. జిల్లా కలెక్టర్ వచ్చి బాధితులతో మాట్లాడాలని... మంత్రులు వచ్చి బాధితులతో మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**- సందర్భంగా వీరమ్మ, అర్పిత, అర్చన, మాలతి, అనసూయ, నాగేశ్వరి, అన్నపూర్ణ, సుజిత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది**



**హనుమకొండ జిల్లా జిల్లా మార్చి 8 న్యూస్**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈసందర్భంగా మహిళలతో అందరి సమక్షంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వి ఎన్ నాయక్, వీరమ్మ గోపి సింగ్, సునావత్ జవహర్లాల్, లావుడియా పల్లవి రాజు నాయక్ మూడు రమేష్, ధన్ సింగ్ శారద, వీరమ్మ గోపి సింగ్, అర్పిత లక్ష్మణ్ నాయక్, అర్చన నందిరాం నాయక్, మాలతి రాజు నాయక్, సుజిత తిరుపతి, అన్నపూర్ణ రామారావు, నాగేశ్వరి వెంకటేశ్వర్లు, అనసూయ జగ్రామ్, మాట్లాడుతూ, ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. దుర్గబాయ్ దేశ్ ముఖ్ ,ఝాన్సీ రాణి ,ఇందిరాగాంధీ వంటి మహిళలునేటి మహిళలు ఆదర్శం అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు గౌరవం, గుర్తింపు ఖచ్చితంగా ఇవ్వాలని పెర్కొన్నారు. ప్రతీ మహిళల ఆర్థిక, రాజకీయహక్కులు , సామాజికం గా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ శాఖలో పనిచేసే మహిళా తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఈకార్యక్రమంలో అందరు మహిళలు కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

## పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు కార్యక్రమాలు



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 09-03-2026 నాలుగవ రోజు 38వ డివిజన్ నందు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.డివిజన్ పరిధిలో డ్రైనేజ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్లలో ఉన్న బ్లాక్ పాయింట్స్‌ను గుర్తించి,ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.డివిజన్ పరిధిలో గృహ సంబంధిత భారీ వ్యర్థాలు సేకరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది.ప్రజల సమస్యల పరిష్కారం మరియు పరిశుభ్రమైన డివిజన్ లక్ష్యంగా 38 డివిజన్ 99 డేస్ యాక్షన్ ప్లాన్ నిరంతరం కొనసాగుతుంది అని 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, డివిజన్ ప్రజలు, ఆవుల జాన్సన్ రెడ్డి, ఎనగంటి బాజి, ప్రసాద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పాల్వంచ 38వ డివిజన్ టీచర్స్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**
పాల్వంచ పట్టణం టీచర్స్ కాలనీలో 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ దివ్య దంపతుల ఆధ్వర్యంలో మార్చి 8 ఆదివారం నాడు అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వంకదారు నరసింహ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు మరింత ప్రోత్సాహం మరియు అవకాశాలు కల్పిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బత్తుల మధుచంద్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలబడితేనే సమాజాభివృద్ధి, కుటుంబాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.38వ డివిజన్ మహిళలు కూడా వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళల కోసం వివిధ ఆటపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.అలాగే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ నిర్వహించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తదుపరి మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగిన వేదిక వద్ద అతిపెద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి క్రికెట్ క్రీడాభిమానులకు క్రికెట్ మ్యాచ్ లైవ్ లో చూపించి కనువిందు చేశారు.ఈ సందర్భంగా క్రికెట్ అభిమానులు మధుచంద్ కి ధన్యవాదాలు తెలియజేశారు.మన దేశం ప్రపంచ కప్ సాధించిన సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించారు.

## పలివేల్పుల లక్ష్మీ నివాస్ కాలనీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం :-



**పలివేలుపుల** గ్రామం లక్ష్మీ నివాస్ కాలనీలో ఉన్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాలని లోని మహిళలకు ఘన స్వాగతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ శ్రీను, చీకటి శివ, పోరిక రాజు నాయక్, పరమేష్, నగేష్, లక్ష్మణ్, ప్రభాకర్ మరియు అనిల్ మొదలగువారు మహిళలకు శాలువలతో సత్కరించి ఘన స్వాగతం తెలిపారు.

## విప్లవ జ్యోతి,మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే.

**- సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్.**





**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం..ఎం ఎస్సీ ఎం.ఏ.బి ఈ.డి పీజీడిసిజే విప్లవ జ్యోతి,మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే అని నేటి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని సమాజంలోని రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారుణి సావిత్రిబాయి పూలే అని తెలిపారు.అట్టడుగు వర్గాలకు మహిళలకు చదువు సంపద లాంటిదని భావించి మురికి వాడాలో ఉండే బాలికలను సమీకరించి ఆనాటి చాందస సంప్రదాయాలను ఎదిరించి విధి నిర్వహణలో ఏంది అవమానాలు ఎదురైనా భరించి మొక్కవోని దీక్షతో ముందుకు సాగి కేవలం నాలుగు సంవత్సరాల లో గ్రామీణ ప్రాంతాలలో 20కి పైగా పాఠశాలలు స్థాపించి తన జీవితకాలంలో 52 బాలిక పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేదని,ఈ క్రమంలో ఆధిపత్య కులాల వాళ్ల నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని 1849లో భర్తతో కలిసి గృహ బహిష్కరణకు కూడా బలైపోయారని అయినప్పటికీ దేనికీ వెరవకుండా స్త్రీ పురుషుల కులాలకు మతాలకు అతీతంగా విద్యను అభ్యసించడం సహజమైన హక్కు అని అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం పరితపించిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**- సందర్భంగా డాక్టర్ హట్కర్ లలిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం లలిత హాస్పిటల్ సంగారెడ్డి లో ఘనంగా నిర్వహించారు.**





**సంగారెడ్డి జిల్లా మార్చి 9 న్యూస్**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈసందర్భంగా డాక్టర్ హట్కర్ లలిత మాట్లాడుతూ, ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. దుర్గబాయ్ దేశ్ ముఖ్ ,ఝాన్సీ రాణి ,ఇందిరాగాంధీ వంటి మహిళలునేటి మహిళలు ఆదర్శం అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు గౌరవం, గుర్తింపు ఖచ్చితంగా ఇవ్వాలని పెర్కొన్నారు. ప్రతీ మహిళల ఆర్థిక, రాజకీయహక్కులు , సామాజికం గా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం హాస్పిటల్ లో పనిచేసే మహిళా డాక్టర్లను నర్సులను తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లు, ఏ ఎన్ ఎం లు టెక్నీషియన్లు హాస్పిటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ సిబ్బందులు మొదలైన వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న డాక్టర్ లలిత

# గీతంకు వన మహోత్సవ అవార్డుమంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్డీవీవీఎస్ఆర్ వర్మ.







**సంగారెడ్డి, మార్చ్ 09,మన మహతి న్యూస్ :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు --2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది.

గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

## కూసం రాజమౌళికి నివాళులు అర్పించిన గుగులోత్ వినోదరవీందర్ నాయక్ డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ డసర్పంచ్ డఉపసర్పంచ్

**వరంగల్ జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :**
గీసుగొండ మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి నిన్న గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమైంది.విషయం తెలుసుకున్న రవీందర్ నాయక్ గారు, రాజ మౌళి నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు....



## కున్సిలో కొత్త బోరు తీరిన నీటి సమస్య.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.కున్సి గ్రామంలో ప్రజలకు త్రాగు నీటి సమస్య ఉండకూడదని సర్పంచ్ మ్యాకలి సురేష్ బృందం కొత్త బోరు పాయింట్ ను ఏర్పాటు చేశారు. మిషన్ భగీరథ నీరు రానప్పుడు ఆల్టర్నేట్ గా ఈ నీటితో వాటర్ ట్యాంక్ లను నింపడం జరుగుతుంది. చాలా వరకు మిషన్ భగీరథ నీరు ఇబ్బంది ఉండడం వలన సర్పంచ్ ఈ నిర్ణయం తీసుకోవడంతో గ్రామ ప్రజలకు శాశ్వతంగా నీటి సమస్య తీరనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. నీటి సమస్యను తీర్చిన సర్పంచ్ బృందంను గ్రామ పెద్దలు అభినందించారు.

## కృష్ణ. సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అక్రమ గోవా మద్యం సీజ్



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.కృష్ణ. మండల కేంద్రంలో. సరిహద్దు చెక్పోస్ట్ వద్ద ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యం పట్టుబడింది. ఎక్సైజ్ ఎస్సై శిరీష, చెక్పోస్ట్ ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో సోమవారం వాహనాలను తనిఖీ చేయగా 3.465 లీటర్ల మద్యం లభించింది. ఈ మేరకు మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల ఉపాధి సంక్షేమ భవనం ఏర్పాటు చేయాలి




**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చి 9** శేరిలింగంపల్లి దివ్యాంగుల పట్టణ సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్ఖాడే హేమంత్ సాహూ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ. శేరిలింగంపల్లినియోజకవర్గంలో దివ్యాంగుల స్వయం ఉపాధి సంక్షేమ భవనం ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో దాదాపు 3000 నుండి 4000 మంది వివిధ రకాల దివ్యాంగులు ఉన్నారని దివ్యాంగులకు అంటూ ఎలాంటి భవనములు లేక ప్రతి నెల సమైక్య సంఘం సమావేశాలు, ఉపాధి చేసుకోవడానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామన్నారు. మరియు మానసిక వైకల్యం ఉన్న దివ్యాంగులకు వృత్తిపరమైన ప్రత్యేక గల కోర్స్ చేసుకోవటానికి భవనం కావాలని మా దివ్యాంగులపై దయ ఉంచి శేరిలింగంపల్లి సర్కిల్ 49 మసీదు బండలో ఉన్న ప్రభుత్వ కమిటీ హాల్ ను అధికారికంగా దివ్యాంగుల స్వయం ఉపాధి సంక్షేమ భవనానికి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నర్సింగ్ రావు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పంటలుకు సాగునీరు విడుదల చేయాలని డిఆర్ఓ కు ప్రజాదర్బార్లో విన్నతి ఫిర్యాదు



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ విజయవాడ న్యూస్,మార్చి. 10** ఏ.కొండూరు,మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ పరిధిలో సాగు చేస్తున్న పంటలను కాపాడుకునేందుకు మామిళ్ళ చెరువుకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా డిఆర్ఓ కు రైతులు విన్నవించుకున్నారు. సోమవారం ఈ మేరకు నీటి వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.చీమలపాడు రెవెన్యూ పరిధిలోని పెద్ద చెరువు నుండి రామచంద్రాపురం గ్రామ మామిళ్ళ చెరువుకు సాగునీరు తరలించే విషయంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి అనిమామిళ్ళ చెరువు కింద వరి, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేస్తున్నామని,ప్రస్తుతం చెరువులో నీరు లేక పంటలు ఎండిపోయే స్థితికి చేరుకున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పై చెరువు నుండి నీటిని వదులుకోవడానికి నీటి సంఘం చైర్మన్ అంగీకరించినప్పటికీ, ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం దిగువ చెరువుకు నీటిని విడుదల చేయడం కుదరదని అభ్యంతరం చెబుతున్నారు. ఈ క్రమంలోనే మార్చి 2.వ తేదీన అధికారులు నీటి సరఫరాను నిలిపివేశారని రైతులు పేర్కొన్నారు. ఎప్పటికైనా తమ పంటలను కాపాడేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి,తక్షణమే నీరు విడుదలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు జి.జమాల రెడ్డి, కే.లక్ష్మీనారాయణ, కే.రాజారెడ్డి,ఎస్ నరసింహారావు, కే.వెంకటేశ్వరరావు రైతులు పాల్గొని డిఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి/ గ్రీవెన్స్ డే కార్యక్రమం.

- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పీ.
- సమస్యల పరిష్కారానికి ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు.
- అదనపు ఎస్పీ రఘునందన్ రావ్







**సంగారెడ్డి,మార్చ్ 09,మన మహతి న్యూస్:** ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సమస్యలకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి: టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు

**మన మహతి న్యూస్ పాల్వంచ** టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తొలి దశ ఆందోళనలు పాల్వంచలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ముందు ఉపాధ్యాయులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 29 రోజుల సమ్మె జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఓలను ప్రిన్సిపల్స్‌గా, సీఆర్టీలను స్కూల్ అసిస్టెంట్లుగా, పీజీసీఆర్టీలను జూనియర్ లెక్చరర్లుగా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులను రాత్రి బస విధుల నుంచి మినహాయించి కేర్‌టేకర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాషా, ఎం. శ్రీనివాసరావు, హరి సింగ్, బి. మంగిలాల్, తులసి, మాధవి, రేణుక, హీరామణి, సరోజ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## స్వచ్ఛందంగా పన్నులు చెల్లించిన ఆదిత్య నగర్ కాలనీ వాసులు.





**సంగారెడ్డి,మార్చ్ 09,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి పట్టణం వార్డ్ నెంబర్ 33 పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వాసులు స్వచ్ఛందంగా ఇంటి పన్నులు చెల్లించి ఆదర్శంగా నిలిచారు. కాలనీ వాసులు కౌన్సిలర్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్‌ను ఆహ్వానించి ఇంటి పన్నులను చెల్లించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, పన్నులు చెల్లించడం ద్వారా పట్టణ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌరుడు సమయానికి పన్నులు చెల్లిస్తే నగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రవీందర్ నాయక్, సాయిలు, కాలనీ పెద్దలు మరియు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు. అధికారులు పన్నులు స్వచ్ఛందంగా చెల్లించిన కాలనీ వాసులను అభినందించారు.

## సామ్రాజ్య వాద దాడులను ప్రపంచ ప్రజలు ప్రతిఘటించాలి ఏఐవైఎఫ్

**మన మహతి న్యూస్. ప్రతినిధి అమరచింత.** పట్టణం. సామ్రాజ్యవాదం దురాక్రమనే లక్ష్యంగా అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మారిన ఇజ్రాయిల్ దేశ అధ్యక్షుడు జియోనిస్ట్ ఇరాన్ పై దాడి చేయడం అంతర్జాతీయ హక్కుల ఉల్లంఘన అని తక్షణమే యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అమరచింత పట్టణంలో అమెరికా సామ్రాజవాదం నశించాలి, ఇరాన్ దేశంపై యుద్దోన్మాధ ట్రంప్ అమెరికా,నేతన్యాహు ఇజ్రాయిల్ దాడిని ఖండిద్దాం, ఇరాన్ పై యుద్ధం ఆపాలని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతుబ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా అధ్యక్షుడు ట్రంపు రక్తం మరిగిన అడవి జంతువులాగా ప్రవర్తిస్తూ తమ చేతిలో ఇజ్రాయిల్ దేశాన్ని కీలుబొమ్మలాగా ఆడిస్తూ ఆర్థిక ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు ఇరాన్ పై యుద్ధం ప్రకటించి వేలాదిమందిని బలి తీసుకుంటున్నారని యుద్ధం ఎప్పటికీ సాధారణ ప్రజలకు మేలు చేయదని, యుద్ధం వల్ల కార్మికులు, రైతులు, పేద ప్రజలు నష్టపోతారని,లక్షలాదిమంది అమాయక ప్రజలు ప్రాణాలను కోల్పోతారని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలను యుద్ధం ద్వారా పరిష్కరించడానికి పోతే అంతర్జాతీయ శాంతికి ముప్పు వాటిల్లుతుందని సమస్యల పరిష్కారానికి చర్చలు పరస్పర గౌరవం ఉన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రపంచంలోని కార్మిక వర్గం, సామ్రాజ్యవాద శక్తులు, శాంతి ప్రియులు ఐక్యంగా గలం వినిపించాలన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రజలు పోరాటం చేయాలని ఏఐవైఎఫ్ పిలుపునిస్తుందన్నారు. ఇరాన్ పై యుద్ధం జరుగుతుంటే మన దేశ ప్రధాని మోడీ నేతృత్వంలో భారత విదేశాంగ విధానంలో లోతైన సంక్షోభాన్ని ప్రతిబింఇస్తుందన్నారు డోనాల్డ్ ట్రంప్ నిర్దేశించిన అనుమతి, సమయపాలనకు లోబడి రష్యా భారతదేశం యొక్క చమురు వాణిజ్యం అవమానకరమైన పరిస్థితి, వాషింగ్టన్ నుంచి వచ్చే ఒత్తిడి కి ప్రభుత్వం తలవంచడం ద్వారా దేశ సార్వభౌమత్వ నిర్ణయాధికారంలో రాజీ పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్సార్ అలీ, ఖాజా, గౌస్, ఎస్ వినోద్, డి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎ.కొండూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ ఏ. కొండూరు న్యూస్,మార్చి.10**
ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు విద్యాశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎ.కొండూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల్లో విశేష సేవలు అందిస్తున్న 28.మంది మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలు అందజేసి వారి సేవలను కొనియాడారుఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి--1 ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం,పరిపాలన,క్రీడలు,శాస్త్ర సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు దూసుకెళ్తున్నారని తెలిపారు.మహిళల అభివృద్ధి దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందని ఆయన పేర్కొన్నారుమండల విద్యాశాఖాధికారి--2 ఈ.ఎల్.కేశవరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో స్త్రీకి అత్యున్నత స్థానం ఉందని, ఆమెను దేవతగా పూజించే సంప్రదాయం మన దేశానికే ప్రత్యేకమని అన్నారు.మహిళల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపుచ్చారుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు అద్భుత విజయాలు సాధించగలరని తెలిపారు. మండల రెవెన్యూ అధికారి ఎన్.అరవింద్ మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న దని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.జె.ఎం.డి. ప్రసాదరావు మాట్లాడుతూ మహిళలు విద్య ద్వారా శక్తివంతమవుతారని, కుటుంబంతో పాటు సమాజాన్ని ముంద ుకు నడిపించే శక్తి మహిళలదేనని అన్నారు. జిల్లా బాలికాభివృద్ధి అధికారిణి బి.విశ్వభారతి,వైద్యాధికారిణి డా"వి.స్వాతి మహిళల ఆరోగ్యం, విద్య,భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సీఆర్పీలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సన్మానిత మహిళలు తమ అనుభవాలను పంచుకుని మహిళల ఐక్యత, సాధికారతపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# బైక్ ఢీకొనడంతో వ్యక్తి మృతి బాధితుల వద్దకే వెళ్లి ఫైర్

**- నమోదు: సీఐ శివ శంకర్**



**మన మహతి న్యూస్ ప్రతినిధి.**నారాయణపేట మండలంలోని షేర్నపల్లి గ్రామానికి చెందిన గోవిందోళ్ల నర్సింగప్ప (47) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన జరిగింది
కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, నర్సింగప్ప రోజువారీ కూలీ పనుల కోసం కొల్లంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా 08-03-2026 సాయంత్రం సుమారు 6:30 గంటలకు కొల్లంపల్లి స్టేజి సమీపంలోని వడెప్ప అన్నపూర్ణ రైస్ మిల్ వద్ద రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, నారాయణపేట నుండి వచ్చిన స్లెండర్ ప్లస్ బైక్ టీ ఎస్ 06. ఏఫ్ బి 7563 అతివేగంగా వచ్చి వెనుక నుండి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నర్సింగప్ప తలకు తీవ్ర గాయాలు కావడంతో మొదట నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా 09-03-2026 ఉదయం సుమారు 6:30 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందారు. బైక్ నడిపిన వ్యక్తి నారాయణపేటకు చెందిన శ్రీనుగా గుర్తించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్, రూరల్ ఎస్సై రాముడు సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు స్వీకరించి ఆన్-సైట్లోనే ఫైర్ నమోదు చేసి కేసును బిఎన్ ఎస్ చట్టం కింద నమోదు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్కు రావలేని పరిస్థితిలో ఉన్న బాధితులవద్దకే వెళ్లి ఫైర్ నమోదు చేయడం ద్వారా న్యాయం ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించడం పోలీస్ శాఖ బాధ్యత అని అధికారులు తెలిపారు.ప్రజల భద్రత కోసం నారాయణపేట జిల్లా పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని, అవసరమైన సందర్భాల్లో స్వయంగా ప్రజల వద్దకే వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తిరువూరు శాసనసభ్యుల కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 10**
తిరువూరు శాసనసభ్యునికి కార్యాలయంలో ఆదివారం ఘనముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు
ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి ఇంత ఘనంగా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని,
ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి మరియు పట్టణ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి అనేక పథకాలు ప్రవేశ పెట్టి మా అభివృద్ధికి తోడ్పడుతున్న పార్టీకి మేము రుణపడి ఉంటామని తెలియజేసారుమహిళలు కుటుంబానికి, సమాజానికి వెన్నెముక వంటివారని వారి ప్రాముఖ్యత ఆర్థిక,సామాజిక,మరియు వ్యక్తిగత రంగాలలో అపారం అని అలానే మహిళలకు ఆస్థి హక్కు, డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ సహాయం అందిస్తుంది అని గుర్తు చేసిన,పట్టణ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జయసింహామహిళలు విద్య,ఆరోగ్యం, హక్కులు మరియు నాయకత్వంలో సాధికారత పొందినప్పుడు,మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుంది అని నేటి సమాజంలో మహిళలు బహుముఖ ప్రజ్ఞాశాలురుగా, కుటుంబ బాధ్యతలను, ఉద్యోగాలను విజయవంతంగా బ్యాలెన్స్ చేస్తున్నారు అని తెలియజేసిన పట్టణ టీడీపీ పార్టీ మాజీ అధ్యక్షులు బొమ్మసాని మహేష్ అనేక ఉన్నత పదవులలోనూ, ఉద్యోగాల్లోను మహిళలు రానిస్తున్నారని,వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ఇస్తుందని తెలియజేసిన,పట్టణ టీడీపీ పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి హనుమంతు శ్రీనివాసరావు మహిళల పాత్ర చాలా గొప్పదని, వారి లేనిదే సృష్టి లేదని,కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు మహిళలు రానిస్తున్నారని,వారి కృషి మరువలేనిది అని గుర్తు చేసన తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ ఆకుల దుర్గాప్రసాద్ మహిళలు అన్నింటిలో ముందు ఉంటున్నారని,వారు ఉన్నతమైన పదవుల్లో కూడా మహిళలు రాణిస్తూ కుటుంబాన్ని కూడా చక్కద్దితూ,మగవారి అభివృద్ధికి మహిళల కృషి మరువలేనిది అని తెలియజేసిన ప్రముఖ అడ్వాకేట్ రాజవరపు శ్రీనివాసరావు
ఈ కార్యక్రమంలో మహిళలు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్ తాటి అనిత



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కమిటీ ఎన్నిక జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ తాటి అనిత బాలింతలకు, గర్భిణీలకు కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. చిన్నారులకు ఐరన్ సిరప్ అందించారు.ఆరోగ్య లక్ష్మి కమిటి ఎన్నికలో చైర్మెన్ గా సర్పంచ్ సభ్యులను ఎన్నిక చేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ భవాని,సూపర్వైజర్ రమాదేవి,హై స్కూల్ సైన్స్ టీచర్ ఇందిరమ్మ, అంగన్వాడీ టీచర్ అంజమ్మ మరియు ఆశా వర్కర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఏ.కొండూరు కోమటికుంటలో మట్టి మాఫియా పంజా యధేచ్ఛగా గ్రావెల్ తరలింపు - చోద్యం చూస్తున్న అధికారులు

**మన మహాతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి.10**
ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. రామచంద్రపురం శివారులోని కోమటికుంట ప్రాంతంలో కొందరు వ్యక్తులు యంత్రాలను ఉపయోగించి పెద్ద ఎత్తున గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. వ్యాపార అవసరాల కోసం ఈ ఖనిజ సంపదను పక్కదారి పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రావెల్ అనధికార తవ్వకాలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా,వారు స్పందించడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అధికారుల మౌనం అక్రమార్కులకు వరంగా మారిందని,ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ అక్రమ తవ్వకాలను అడ్డుకోని,ప్రకృతి సంపదను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# అభిదా ఖాతున్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్(విందు)దావత్



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 10**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రాజుపేట లో ఆరిఫ్ అహ్మద్ కమ్యూనిటీ హాల్ ఆవరణ నందు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అల్లాహ్ దైవ సేవకురాలు అభిదా ఖాతున్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు రంజాన్ మాసం లో ప్రతీ ఏడాది ఉపవాస దీక్ష పరులకు ముస్లిం సోదరులకు అభిదా ఖాతున్ ఏర్పాటు చేసే తేనెటి విందుకు పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు మత పెద్దలు హాజరై తేనెటి విందును స్వీకరించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# శ్రీ తుషాల్ ప్లే స్కూల్ లో ఘనంగా 19వ వార్షికోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి మన మహాతి న్యూస్ మార్చ్ 9:**
చందానగర్ డివిజన్లోని గౌతమి నగర్ కాలనీలో ఉన్న శ్రీ తుషాల్ ప్లే స్కూల్ 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ప్లేస్కూల్ నిర్వాహకురాలు లక్ష్మి మాజీ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ని సన్మానిం చారు.వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రీ-స్కూల్ విద్య ఎంతో కీలకమని తెలిపారు.పిల్లలలో ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.విద్యార్థులు మంచి విద్యతో పాటు మంచి విలువలు అలవరచుకొని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,కాలనీ వాసులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరీక్షలు అంటే భయం వద్దు ధైర్యంగా రాయండి: స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్

**ఏ జి హెచ్ ఎస్ బోల్లోరి గూడెం పాఠశాలను**

**మన మహతి న్యూస్ పాల్వంచ**



స్పెషల్ ఆఫీసర్ విధుల్లో భాగంగా సాయంత్రం వేళలో పాల్వంచ మండలం ఏ జి హెచ్ ఎస్ బోల్లోరి గూడెం పాఠశాలను సందర్శించిన గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు కిన్నెరసాని, ఉలవనూరు, బొల్లోరి గూడెం ఆశ్రమ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్షలు అంటే భయపడవద్దని, పరీక్షలో 100% ఫలితాలతో పాసవుతారని ఆశీస్సులు అందించారు. పదో తరగతి పరీక్షల కోసము చిరు సామాగ్రిని విద్యార్థులకి కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఓ మంగ, పిడి న

మన మహతి న్యూస్

మంగళవారం,
మార్చి 10, 2026

manamahatinews.com

# కూకట్‌పల్లి నల్లచెరువుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్



**హైదరాబాద్, మార్చి 9 :** కూకట్‌పల్లి నల్లచెరువుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఫోకస్ పెట్టారు. ఈ చెరువును అన్ని రకాల సౌకర్యాలతో సిద్ధం చేశారు. (సోమవారం) సాయంత్రం 7 గంటలకు కూకట్‌పల్లి నల్ల చెరువును సీఎం ప్రారంభించనున్నారు. రూ.10 కోట్లతో నల్లచెరువు సుందరీకరణ పనులు చేపట్టారు. 30 ఎకరాల విస్తీర్ణంలో ఈ చెరువు అభివృద్ధి పనులు జరిగాయి. హైడ్రా మొదటి దశలో అభివృద్ధి చేసిన ఆరు చెరువుల్లో ఇది ఒకటి. 2024 సెప్టెంబర్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన 16 వ్యాపార షెడ్లనూ తొలగించింది. చెరువులో వేసిన నిర్మాణ వ్యర్థాలు, దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను తొలగించింది. 16 ఎకరాలకు కుంచించుకుపోయిన ఈ చెరువును.. మళ్లీ తిరిగి 30 ఎకరాలకు విస్తరించింది.బోటింగ్ సదుపా.యంనల్లచెరువులో బోటింగ్ సదుపాయాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కల్పించనుంది. హైడ్రా దీనిని అభివృద్ధి చేసిన తర్వాత ఆహ్లాదకరంగా నల్ల చెరువు పరిసరాలు మారాయి. 5 కిలోమీటర్ల దూరం నుంచి కూడా వాకింగ్, విశ్రాంతి కోసం సందర్శకులు తరలి వస్తున్నారు. పిల్లలు ఆడుకునేందుకు కిడ్స్ ప్లే ఏరియా ఏర్పాటు చేసింది. ఓపెన్ జిమ్‌తో పాటు 1.5 కిలోమీటరు మేర వాక్ వే ఏర్పాటు చేసింది. 7 ఇన్‌లెట్ల ద్వారా చెరువులోకి వరద నీరు చేరేలా చర్యలు చేపట్టింది. చెరువు నిండితే నీరు బయటకు వెళ్లేందుకు పాత ఔట్‌లెట్లను అభివృద్ధి చేసింది. మురుగు నీరు

# ఆపరేషన్ గణపతి ఆచూకీ కోసం ప్రభుత్వాల ముమ్మర యత్నాలు

**హైదరాబాద్ :**'ఆపరేషన్ గణపతి'. ప్రస్తుతం తెలంగాణ పోలీసుల ముందున్న అతి పెద్ద సవాల్. నాలుగు దశాబ్దాలకు పైగా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన గణపతి ఆచూకీ ఇప్పటికీ తెలుసుకోలేకపోవడం ప్రభుత్వాలు వెలితిగానే భావిస్తున్నాయి. ఇటీవల దిల్లీలో జరిగిన సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా గణపతి గురించి ప్రత్యేకంగా చర్చించారు.అంతేకాదు లొంగిపోయేలా చూడాల్సిన బాధ్యత మీదేనంటూ తెలంగాణ పోలీసులకు చెప్పి నట్లు సమాచారం. అయితే ఇటీవల మావోయిస్టులు భారీగా లొం గిపోతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సైతం గణపతి లొంగిపోవాలని పిలుపునివ్వడం తెలిసిన విషయమే. గణపతిని పట్టుకోగలిగితే మావోయిస్టు ఉద్యమాన్ని సంపూర్ణంగా నిరూ ్మలించినట్లవుతుందని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు తెలంగాణ పోలీసులు ఆయన ఆచూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు.మరి ఇన్నేళ్లుగా ఎక్కడ ఎన్నట్టు : దాదాపు 8 ఏళ్ల క్రితం నాయకత్వం నుంచి స్వచ్ఛందంగా ఆయనే వైదొలిగే వరకూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా పని చేశారు గణపతి అలియాస్? ముప్పాళ్ల లక్ష్మణ రావు. వామపక్ష తీవ్రవాదం దేశంలోని 12 రాష్ట్రాలకు విస్తరించడంలో గణపతిది కీలక పాత్ర ఉంది. ఇటీవల కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగాం ఫలితంగా చాలా మంది మావోయిస్టులు ఎన్?కౌంటర్లలో మృతి చెందారు. అగ్రనేతలు సహా వందల మంది లొంగిపోయారు.నేపాల్‌లో ఉన్నాడని పోలీసుల అంచనా :



దీని వల్ల ఉద్యమం చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం మావోయిస్టుల ప్రభావం దేశంలో కేవలం 11 పోలీస్‌స్టేషన్ల వరకే పరిమితమైపోయింది. ఇంత చేసినా పోలీసులకు గణపతి ఆచూకీ మాత్రం దొరకనే లేదు. గణపతితో సన్నిహిత సంబంధాలు ఉండి, ఇటీవల లొంగిపోయిన అగ్రనేతలతో పాటు ఆయనకు గన్‌మెన్లుగా పని చేసిన వారినీ ప్రస్తుతం పోలీసులు విచారిస్తున్నారు. దాదాపుగా వాళ్లు గణపతిని చూసి ఏడెనిమిది ని పలువురు చెప్పి నట్లు తెలుస్తోంది. ఆయనను అబూజ్‌మడ్ నుంచి బిహార్‌కు తరలించామని, ఆ తర్వాత అక్కడి నుంచి ఎక్కడికి తీసుకెళ్లారో తెలియదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పుడు మాత్రం గణపతి బిహార్ మీదుగా నేపాల్ వెళ్లి ఉంటారని పోలీసుల అంచనా.ముందే అంచనా వేశారా : పోలీసులకు ఇటీవల అందిన సమాచారం ప్రకారం ఉద్యమానికి గడ్డుకాలం మొదలైందని దాదాపు రెండు సంవత్సరాల కిందటే గణపతి గుర్తించినట్లు తెలిపారు. ఈ ఉద్దేశంతోనే ఆయన ముందే తప్పిం చుకున్నారని భావిస్తున్నారు. దీనిలో భాగంగానే ఆయన మొబైల, డిజిటల్ ఉపకరణాలేవీ లేకుండా తనను తాను బందీ చేసుకు న్నారు. ఇలా తన సహచరులకూ ఆయన ఉనికి తెలియకుండా తరచూ ప్రదేశాలు మార్చుతూ అజ్ఞాతంలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఆయన వయసు ఇప్పుడు 76 ఏళ్లు ఉంటుంది. ఈ పరిస్థితిలో అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న గణపతి ఎక్కువ దూరం వెళ్లి ఉండడని, వైద్యం అందుబాటులో ఉండే ప్రాంతంలోనే అజ్ఞాన జీవితం గడుపుతుండవచ్చని అర్థమవుతుంది.లొంగిపోతే మెరుగైన సదుపాయాలు : ఇటీవల రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీతో పాటు ఆరోగ్య భద్రత కార్డు కల్పిస్తామని రేవంత్? రెడ్డి తెలిపారు. అలాగే వారికి నిమ్స్‌వంటి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మావోయిస్టుల హోదాలకు తగినట్టుగా ప్యాకేజీ కల్పిస్తామని చెప్తున్నామని, వారికి ఇంటి పాటుగా ఇందిరమ్మ ఇల్లు కల్పించేందుకు సర్కారు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో భూమి లభ్యత కష్టంగా ఉన్నందున సాగుభూమి ఇవ్వటంపై ఎలాంటి హామీ ఇవ్వలేనని, హింసకు ఛాన్స్? లేదని, అక్రమంగా ఆయుధాలు కలిగి ఉంటే సహించేది లేదని తెలిపారు. అంతేకాదు కొందరు ఇప్పటికే రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధులు అయ్యారని, సీతక్క లాంటి వాళ్లు రాష్ట్ర మంత్రి కూడా అయ్యారని గుర్తు చేశారు.

# ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి.. కిషన్‌రెడ్డి లేఖ


**ఢిల్లీ, మార్చి 9 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి (సోమవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టుపై కీలక సూచనలు చేశారు. సెకండ్ ఫేజ్‌లో భాగంగా ఎన్టీపీసీ రామగుండంలో ఏర్పాటు చేయనున్న 3॰800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టుతో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పం చేసుకోవాలని సూచించారు. పూర్తి 5॰800 మెగావాట్ల ప్రాజెక్టుకు అవసరమైన బొగ్గును సమీకరిం చుకోవడంలో ఎన్టీపీసీకి తగిన స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు.మూడు ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ చర్యలు..రామగుండంలో ఎన్టీపీసీ ఏర్పాటు చేయాల్సిన 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి మొదటి ఫేజ్‌లో భాగంగా దాదాపు రూ.12,000 కోట్ల వ్యయంతో, అధునాతన అల్ట్రా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన 2॰800=1600 మెగావాట్ల రెండు థర్మల్ పవర్ ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించి జాతికి అంకితం చేసిన విషయం మీకు తెలిసిందేనని అన్నారు. అనంతరం సెకండ్ ఫేజ్‌లో భాగంగా 3॰800=2,400 మెగావాట్ల సామర్థ్యంతో మిగిలిన మూడు పవర్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఎన్టీపీసీ చర్యలు చేపట్టిందని ప్రస్తావించారు. మొదటి ఫేజ్‌లోలాగే రెండవ ఫేజ్‌లో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 85శాతం విద్యుత్‌ను తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే సరఫరా చేయనుందని తెలిపారు. 3 మార్చి, 2026న తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యధికంగా 18,139 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైందని వివరించారు.థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచాలి..రానున్న రోజుల్లో ఈ డిమాండ్ మరింతగా పెరగనుందని కిషన్‌రెడ్డి తెలిపారు. తదనుగుణంగా తెలంగాణలో అవసరమైన విద్యుత్ ఉత్పత్తి వనరులను సమకూర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టినట్లు తెలిసిందన్నారు. అందులో



భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇటీవల విద్యుత్ రంగం మీద ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో 'జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా గ్రిడ్ స్థిరత్వాన్ని పరిరక్షించడానికి రాష్ట్రంలో 5000 నుంచి 6000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచాలి' అని తెలియజేశారని అన్నారు.లక్ష మెగావాట్ల విద్యుత్ డిమాండ్..అలాగే, 2047 నాటికి రాష్ట్రంలో లక్ష మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఉంటుందని కూడా ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారని కిషన్‌రెడ్డి అన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్రంలో 2,400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం కూడా తీసుకున్నట్లు తెలిసిందన్నారు. అతి తక్కువ ఖర్చుతో, అధునాతన అల్ట్రా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానంతో థర్మల్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడంలో ఎన్టీపీసీకి దేశంలోనే విశేషమైన అనుభవం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ రవాణాశాఖలో కొత్త పోస్టు. రేసులో సీనియర్ అధికారి

**హైదరాబాద్ :** తెలంగాణ రవాణాశాఖలో ప్రస్తుతం చాలా వరకు పోస్టులు ఖాళీగా ఉన్నా యి. రవాణాశాఖ కమిషనర్ తర్వాత జాయింట్ కమిషనర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పరిపాలన విధులు, పర్యవేక్షణ బాధ్య తలు పెరుగుతుండటం అధికారులపై ఒత్తిడి పెంచుతోంది. దానికి తోడు రోడ్డు ప్రమాదాలు తగ్గించాలంటూ సుప్రీం కోర్టు కమిటీ నివేదించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారిం చింది. ఈ మేరకు కొత్త పోస్టు ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. కమిషనర్, జేటీసీల మధ్యలో అదనపు రవాణా కమిషనర్ పోస్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి రవాణాశాఖ ప్రతిపాదించింది. అందుకు సంబం ధించిన ఫైల్ ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలనలో ఉంది. సర్వీసు రూల్స్‌లో సవరణ చేసిన తర్వాత అదనపు కమిషనర్ పోస్టు ఏర్పాటు కానున్నట్లు సమాచారం.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక ఇప్పటి వరకు రవా ణాశాఖలో అదనపు కమిషనర్ పోస్టు ఏర్పాటుపై సర్కార్ దృష్టి సారి ంచలేదు. పోస్టు ఆమోదం పొందితే సర్వీసు పరంగా సీనియర్ అధికారిగా ఉన్న హైదరాబాద్ జేటీసీ రమేష్‌కు అదనపు కమిషనర్ పోస్టు దక్కే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇవే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏడు రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఆర్టీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ సెక్రటరీ 1, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు 13, అసిస్టెంట్ మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు 8, సీనియర్ అసిస్టెంట్లు 11, జూనియర్ అసిస్టెంట్లు 4, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయని రవాణాశాఖ



ప్రభుత్వానికి వివరించింది. త్వరలోనే ఈ పోస్టులు కూడా భర్తీ చేయనన్నట్లు తెలిసింది.హైదరాబాద్ నగరంలో రోడ్డు యాక్సిడెంట్లు అరికట్టేందుకు, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈనెల 1 నుంచి 7 వరకు నగర వ్యాప్తంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. తనిఖీల్లో భారీగా వాహనదారులు పట్టుబడ్డారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి మొత్తం 1940 కేసులు నమోదు చేశారు. మైనర్లకు, లైసెన్స్ లేని వ్యక్తులకు వాహనాలను ఇవ్వవద్దని ఈ సందర్భంగా పోలీసులు వాహన యజమానులకు విజ్ఞప్తి చేశారు.

# ఈఎంఆర్ ఎస్ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్

**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కొత్తగూడెంలోని ఈఎంఆర్ ఎస్ పాఠశాలలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్ సమగ్రంగా పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, పూర్తిస్థాయి పారదర్శకతతో కొనసాగించాలని కాంట్రాక్టర్ సందీప్ ని ఆదేశించారు.



# కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలి

**హైదరాబాద్ :** ఏ సమస్య వచ్చినా ప్రజలు మొదట చూసేది పోలీసుల వైపేనని ప్రజలకు మెరుగైన సేవలందించటం ద్వారానే పోలీసుశాఖకు గౌరవం పెరుగుతుందన్న సీఎం రేవంత్ రెడ్డి నేరాలు కొత్త కొత్త మార్గాల్లో జరుగుతుండటంతో పోలీసులకు సవాళ్లు ఎదురవు తున్నాయని తెలిపారు. పోలీసు అకాడమీలో పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం మాట్లాడారు.మనకున్న రిసోర్సుల ద్వారా మాత్రమే టెక్ని కల్ ఛాలెంజ్‌ను అధిగమించగలమని, సమస్యను అర్థం చేసు కుంటే సగం పరిష్కారమార్గం దొరికిందని, రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తు న్నాయని, దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ దేశ జీడీ పీకి 5 శాతం వాటాను అందిస్తోందని



పేర్కొన్నారు. దేశ జీడీపీకి తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని స్పష్టం చేశారు.పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలి : దేశ రాజధాని దిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని రేవంత్ రెడ్డి తెలిపారు. బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందన్న సీఎం ముంబయి, చెన్నై నగరాలు వరద సమస్యను ఎదుర్కొంటున్నాయని అన్నారు. పాలకులకు దూరదృష్టి లేకపోవటం వల్లే ఇలాంటి సమస్య వస్తోందని పేర్కొన్నారు. 24 గంటల్లో 2 సె.మీ. వర్షపాతాన్ని మాత్రమే తట్టుకునే డ్రైనేజీ వ్యవస్థ మన నగరాలకు ఉందని, ఏ సమస్య వచ్చినా ప్రజలు మొదట చూసేది పోలీసుల వైపే అని, టెక్నాలజీలో మార్పుల వల్ల నేరాల స్వభావం కూడా మారిపోయిందని చెప్పారు, భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని, కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలని సూచించారు.

# సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా

**- పాల్గొన్న గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథీరామ్ నాయక్,**



**మన మహతి న్యూస్ పాల్వంచ** సంత్ శ్రీ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో మేయర్ షబీర్ పాషా, డిప్యూటీ మేయర్ మూడు గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.విశిష్ట అతిథులుగా గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాథీరామ్ నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.ఎస్. రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జరుపుల ఉపేందర్‌తో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం.







**సంగారెడ్డి,మార్చ్ 09,మన మహతి న్యూస్:** మార్చి 8-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ రోజు సెయింట్ అంథోని మహిళా డిగ్రీ కళాశాల, సంగారెడ్డి నందు మహిళలు మరియు విద్యార్థినుల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణు గోపాల్ రెడ్డి హాజరై విద్యార్థినులకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించ్చారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్స్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, ఫేక్ ఫ్రెండ్ రిక్వెస్టులు మరియు బ్లాక్ మెయిలింగ్ వంటి నేరాల గురించి వివరించారు.మహిళలు సోషల్ మీడియాను ఉపయోగించే సమయంలో వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు లేదా మెసేజీలపై క్లిక్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ఖాతాలకు టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ (2ఖీూ) ఏర్పాటు చేసుకోవడం, ప్రైవసీ సెట్టింగ్స్‌ను సరిచేసుకోవడం వంటి భద్రతా చర్యల గురించి వివరించారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంటోనీ డిగ్రీ కళాశాల, తార డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినులు 500 కు పైగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ సీఐ రాము నాయుడు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కె.ఎస్. రవి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది మరియు సెయింట్ ఆంటోనీ డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థినులు సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మరియు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com